విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

మంగళవారం 2, సెప్టెంబర్ 2025

పాత ప్రభుత్వం ఇల్లు ఇచ్చింది కాబట్టే
కూటమి ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించదా?

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆరోపణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకి జగనన్న కోలనీలు నిర్మాణం చేసి ఇళ్ళు ఇచ్చారు కాబట్టి ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేదల కోలనిల్లో మౌలిక వసతులు కల్పించకుండా కుటిల రాజకీయాలు చేయడం సిగ్గు చేటని జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ఎస్. కోట నియోజకవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు దేగల అప్పలరాజు నేతృత్వంలో పేదలతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆయన స్పందించి డి.పి.ఓ కు పంపించి పరిశీలన జరిపి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ జామి మండల కేంద్రంలో జగనన్న కోలనీల్లో నివాసం ఉంటున్న ఇళ్ళకి కరెంటు, వీధి లైట్లు, మంచినీటి కుళాయిలు, రోడ్లు, డ్రైనేజీలు లేక పేదలు భయాందోళనతో బితుకు బితుకుమంటూ బ్రతుకు జీవుడా అని కష్టాలు అనుభవిస్తుంటే స్థానిక పాలకులకి, అధికారులకి కానరాలేద అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ళు మంజూరు చేశారు, నిర్మాణం కోసం చాలీచాలని ఋణం ఇప్పించేశారు అక్కడితో పాలకుల భాధ్యత తీరిపోయినట్టేనా అని ప్రశ్నించారు. పెదలంటే కేవలం మీ దృష్టిలో కేవలం ఓటు బ్యాంకు మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వం మొదలు పెట్టిన సంక్షేమాన్ని మరొక ప్రభుత్వం చేతుల్లోకి అధికారం బదలాయింపు జరిగితే వారు మొదలు పెట్టిన సంక్షేమాన్ని గాలికొదిలేస్తారా అని విమర్శించారు. కోలనీలు ఇచ్చేసి చేతులు దులిపేసుకుని ఏదో ఘనకార్యం సాధించినట్టు పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాలనీలు ఏర్పాటు చేసిన తరువాత అందులో ప్రజలు నివాశయోగ్యంగా ఉండే విధంగా కనీస మౌలిక వసతులు కల్పించడం కోసం అవసరమైన నిధులు కేటాయించాలన్న కనీస అవగాహన పాలకులకి లేకపోవడం చాలా సిగ్గు చేటు అని ధ్వజమెత్తారు. నెయ్యిల వీధి జగనన్న కొలనిల్లో ఉన్న పేదలకి అండగా సిపిఐ నిలబడి కొలనీలో సమస్యలు పరిష్కారం అయ్యే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దశల వారీగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నన్న కోలని పేదలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకు కృషి

రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: రాష్ట్రా నికి పెట్టుబడులను తీసుకు రావడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కె.కృష్ణాపురంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి ఆయన సోమవారం శ్రీకారం చుట్టారు. మంత్రికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు అని పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తునే, పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. చదువుకున్నవారికి ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా డిఎస్‌సి ద్వారా సుమారు 16,500 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఎంతో కష్టపడి ఉద్యోగాలను సాధించిన డిఎస్‌సి అభ్యర్ధులను ఆయన అభినందించారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గంలో పొద్దున్న నుంచే టీడీపీ నాయ కులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికీ వెళ్లి అర్హులందరికీ పింఛను అందజేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) పాల్గొని బొబ్బిలి పట్టణం 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛను అందజేశారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు , వార్డు కౌన్సిలర్ వెలగాడ హైమవతి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.బాడంగి మండలం, గ్రామంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛను అందించారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు , వైస్-ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు అర్నెపల్లి అచ్యుతరావు , రెడ్డి త్రినాథ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం, తెర్లాం మండలం రంగప్పవలస, నెమలాం, గంగన్నపాడు లో పింఛను పంపిణీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకట్ నాయుడు , ఎంపీపీ మరియు జడ్పీ టిసి ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్ , టీడీపీ సీనియర్ నాయకులు, s పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీచేసిన ఎమ్మెల్యేఅధితి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: నగరంలోని 6వ డివిజన్ జమ్ము ప్రాంతంలో లబ్దిదారులకు శాసన సభ్యురాలు పూసపాటి అధితి గజపతిరాజు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను, స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. వృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాల రోగగ్రస్తులకు పింఛన్లను అందజేసి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జమ్ము చేరుకున్న ఆమెను గంటా రవి, స్థానికులు సాధనంగా ఆహ్వానించారు. పుష్ప గుచ్ఛాలిచ్చి అభినందించారు. పింఛన్లు అందించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందన్నారు. ప్రతినెల ఒకటో తేదీనే లబ్ధిదారులకు పింఛన్ల మొత్తాన్ని అందజేస్తుందన్నారు. పింఛన్ల పంపిణీ విధానంలో దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం అత్యధికంగా నిలుస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు అందిస్తున్న సంక్షేమంలో ఎక్కడా రాజీలేదన్నారు. సంపద సృష్టించే ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో అనేక భారీ పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, టిపిఆర్ ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, కోరాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి దుష్ప్రచారాన్ని కూటమి నాయకులు తిప్పికొట్టాలి...

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: పింఛన్లపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం మండలంలోని పోతంపేట, లచ్చంపేట, భూమిరెడ్డి పాలెం గ్రామాలలో ఇంటింటికి తిరిగి పింఛన్లు లబ్ధిదారులకు అందరకు తన చేతుల మీదుగా ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. సచివాలయ సిబ్బంది ద్వారా గత నెల మాదిరిగానే ప్రతి ఒక్కరికి నేరుగాఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. వైసిపి వాళ్లు దుష్ప్రచారం చేస్తున్న వాటిని ఖండిస్తూ ప్రతి ఒక్కరికి పింఛను అందుతుంది అని ఏ ఒక్క పింఛను కూడా ఆపడం జరగలేదు అని ప్రతి ఒక్క లబ్దిదారునికి కూడా పింఛన్ అదుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అసలైన దివ్యాంగులకు ఎటువంటి అన్యాయం జరగదని గత ప్రభుత్వ హయాంలో కొన్ని నకిలీ వికలాంగుల పత్రాలు పొందడంతో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడిందని దీనిపై నిజనిర్ధారణకు వైద్య పరీక్షలు చేపట్టడం జరిగిందని వివరించాను అని తెలిపారు. ఏది ఏమైనా అసలైన వికలాంగులకు పింఛన్లు కోటమీ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.

పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న
గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మ వారిని గోవా రాష్ట్ర గవర్నర్, ఆలయ అను వంశిక ధర్మకర్త శ్రీ పూసపాటి అశోక్‌గజపతిరాజు సోమవారం సందర్శించుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలను స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన అశోక్‌గజపతి, అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆయనకు ఆలయ అధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వచం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం సహాయ కమిషనర్ శిరీష, సూపరింటిండెంట్ వైవి రమణి, ఇతర అధికారులు, పూజారులు, నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై
ప్రజలు నిలదీయండి : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూబాబు షూరిటీ-మోసం గ్యారంటీ లో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు పట్టణం లో చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం పురపాలక సంఘం పరిధిలో గల 21వ వార్డు ఇందిరమ్మ కాలనీలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,మాజీ బుడ చైర్మన్ ఇంటి గోపాలరావు,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా,వైసీపీ నాయకులు రుత్తల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జీవిత బీమా వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో జీవిత బీమా సంస్థ 69 వ వార్షికోత్సవం సందర్భంగా బీమా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డీసీసీబీ సీఈఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించడంలో ఎల్ఐసి ముందంజలో ఉందని చెప్పారు. ప్రజల నమ్మకం, ఆదరణతోనే 69 ఏళ్ల నుంచి విశేషమైన సేవలు అందిస్తుందని చెప్పారు. జీవిత బీమా ప్రజలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.జగదీష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఆపదలో ఆర్థిక భరోసాను అందించే అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ చేసి తమ కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర.రాజాం : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ చెప్పారు. రాజాం మున్సిపాలిటీలో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నారన్నారు. దేశంలో పింఛన్లు అమలులో ఉన్న రాష్ట్రాలతో పోలిస్తే, ఆంధ్రప్రదేశ్లోనే పింఛన్లు మొత్తం చాలా అధికంగా ఉందని చెప్పారు. వృద్ధాప్య పింఛన్లు నాలుగు వేలు ఆంధ్రప్రదేశ్లోనే అమలవుతోందని తెలిపారు. ఇటీవల మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 'ఉచిత బస్సు ప్రయాణం పథకం' అమలు చేసారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట ఉత్తరాంధ్రలో ఏడాది పాలనలోనే విశేషమైన అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. స్టీల్ ప్లాంట్ కు 16 వేల కోట్లు మంజూరు, విశాఖకు ప్రతిష్టాత్మకమైన డేటా సెంటర్లు, రైల్వే జోన్ మంజూరు జరిగాయన్నారు. అలాగే, అనకాపల్లిలో ప్రైవేట్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ రానున్నదన్నారు. వీటన్నింటివల్ల ఉత్తరాంధ్రలో అనేక మందికి ఉపాధి కలుగుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకే వన్నెతెస్తోం దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు, టీడీపీ నాయకులు గురవాన నారాయణరావు, దూబ ధర్మారావు, కిమిడి అశోక్ కుమార్, నల్లా శ్రీనివాసరావు, గంధి గోపి, కొల్లి రామారావు, నాగళ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు రూ. 59.70 లక్షలతో అభివృద్ధి పనులు

నగర పాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం: అక్టోబర్ 7న జరగనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ జాతర నిమిత్తం 59.70 లక్షల రూపాయలతో నగరపాలక సంస్థ ద్వారా పలు కార్యక్రమాలను చేపట్టనున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విజయనగర ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని అక్టోబర్ 6,7,8 తేదీలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నగరపాలక సంస్థ ద్వారా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 1.85 లక్షల రూపాయలతో పండగ 3 రోజులు నగరంలో అన్ని ప్రాంతాలలో తాగునీటి పంపిణీకి అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. 4.20 లక్షలతో వివిధ ప్రాంతాలలోనూ, ప్రధాన జంక్షన్లోనూ ఫౌంటెన్లకు ఇతర మరమత్తు పనులను చేపట్టనున్నామన్నారు. 9.70 లక్షల రూపాయలతో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 10.65 లక్షలతో నగరంలోని సెంట్రల్ డివైడర్ లను, బుద్ధుడి విగ్రహం నుండి సీఎంఆర్ జంక్షన్ వరకు రామారాయుడు రోడ్డు, సంతకాల వంతెన, నీలాటి చెరువు ప్రాంతాలలో పెయింటింగులు వేయించనున్నామని చెప్పారు. 16 లక్షల రూపాయలతో వివిధ ప్రాంతాలలో విద్యుత్ దీపాలంకరణ చేపట్టనున్నా మన్నారు. 4.60 లక్షల రూపాయలతో డివైడర్లు వద్దనున్న రోప్ లైటింగ్ ను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. మరమ్మతులకు గురైన రోప్ లైటింగ్లను సరిచేయనున్నామని చెప్పారు. 3.20 లక్షల రూపాయలతో జనరేటర్లు, ఫ్లెడ్ లైట్లను అద్దె ప్రాతిపదికన రప్పించనున్నామని చెప్పారు. 5.00 లక్షల రూపాయలతో మూడు రోజుల పండుగ నిమిత్తం షిఫ్ట్ ల వారీగా 300 మంది ప్రత్యేక పారిశుధ్య బృందాన్ని వినియోగించనున్నట్లు చెప్పారు. 4.50 లక్షల రూపాయలతో ప్రత్యేక పారిశుధ్య పనిముట్లు ఇతర సామాగ్రి నిమిత్తం వినియోగించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలను నగరపాలక సంస్థ ద్వారా చేపట్టనున్నామని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో డివైడర్లకు ఉన్న గ్రిల్స్ కు రకరకాల రంగులు వేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నిర్దేశిత పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయగలమని తెలిపారు.

బొబ్బిలి కోటలో 3న జరుగు మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ నిరుద్యోగ యువతకు మాట ఇచ్చిన విధంగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రతి ఏటా రెండు సార్లు జాబ్ డ్రైవ్ లు రెండు మాసాల క్రితం రాజా కాలేజీలో జాబ్ మేళా ను నిర్వహించడం జరిగిందని.. మళ్లీ సెప్టెంబర్ 3వ తేదీన బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబీనాయన మెగా జాబ్ డ్రైవ్ ను నిర్వహించనున్నారు. నియోజకవర్గ నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని కోరారు.

అన్న క్యాంటీన్ కు మంత్రి శంకుస్థాపన

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం లో స్థానిక సచివాలయం వన్ పరిధిలో సోమవారం అన్న క్యాంటీన్ కు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తక్కువ ధరకే అల్పాహారం, భోజనం అందజేయడం జరుగుతుందని అన్నారు. మేజర్ పంచాయతీలకు అన్న క్యాంటీన్లు పెట్టడం చాలా సంతోషకరమని జిల్లాలో మూడు మేజర్ పంచాయతీలకు చీపురుపల్లి, కొత్తవలస, గజపతినగరం లలో ఈరోజు 65 లక్షలతో ఒక్కొక్క అన్న క్యాంటీన్ పెట్టడం కోసం శంకుస్థాపనలు జరిగాయని రాష్ట్రంలో 67 పంచాయతీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఇది పేద ప్రజలకు ఆరోగ్యకర భోజనం పెట్టడం ఒక మంచి ఆలోచన అని అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, పిఎసిఎస్ అధ్యక్షులు లంక బంగారు నాయుడు, వివి ప్రదీప్ కుమార్, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, దత్తరాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, సర్పంచులు రుంకాన అరుణ, లెంక సత్యనారాయణ, నరవ కొండమ్మ, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురంలో గల చెత్త సంపద కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ గ్రామాల్లో గల చెత్తను ఎప్పటికప్పుడు చెత్త సంపద కేంద్రానికి తరలించాలని అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా విభజించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. కృష్ణారావు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత కిసాన్ సభ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-రేగిడి: విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం సంకిలి గ్రామంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నార్ జనార్దన రావు జెండా ఆవిష్కరించేశారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా మరోవైపు స్వాతంత్రోద్యమంలో భాగమే రైతన్న సమస్యలను దున్నేవానికే భూమి అధికశిస్తులకు వ్యతిరేకంగా రైతాంగంలో పెద్ద ఎత్తున సంఘం కార్యకలాపాలు చేసిందని గుర్తు చేశారు. సంఘం జాతీయ ప్రథమ మహాసభలో అధ్యక్ష స్వామి సహదానంద సరస్వతి,ఎన్జీ రంగాను కార్యదర్శి గాను ఎన్నుకోవడం జరిగిందని ఆ ఆనాటి నుండి నేటి వరకు నిరంతరం రైతు సమస్యలు పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులుబవిరి రామనమూర్తి,గుండ శ్రీనివాసరావు,పట్టాభి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా రైతులకు శిక్షణ

పూసపాటిరేగ-పూసపాటిరేగ: ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా రేపు (సెప్టెంబర్ 2) పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి గ్రామంలో రైతు శిక్షణా కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా కొబ్బరి తోటలలో అంతర పంటల సాగు, సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు మార్గదర్శనం చేయనున్నారు.ఉద్యాన శాఖ మరియు కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న రాయితీల వివరాలను కూడా ఈ కార్యక్రమంలో తెలియజేయనున్నట్టు పూసపాటిరేగ ఉద్యాన అధికారి బి. ఉమా భరణి తెలిపారు.ఆమె మాట్లాడుతూ, "ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా రైతులు ఆధునిక పద్ధతులను నేర్చుకుని, తమ తోటల దిగుబడిని పెంచుకునేలా ఉపయోగించుకోవాలి" అని సూచించారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేసిన నాయకుడు చంద్రబాబు

ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: మహిళలందరూ స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు. సోమవారం ఉదయం స్థానిక మోసానికి టెంపుల్ లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవం బాధ్యత ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళలు స్వయం శక్తిగా ఎదగడానికి ఉమ్మడి ఏపీలో మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారి ఎదుగుదలకు ఆర్థికంగా భరోసా కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతిరాజు అసెంబ్లీలో మాట్లాడే విధానం గాని నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్న విధానం గాని చూస్తుంటే ఎంతో అనుభవజ్ఞులుగా కనిపిస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల ఆమెను ముఖ్యమంత్రి సాహితం మెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు సంవత్సరంలోగా పూర్తి చేసిన నాయకుడు అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు దిశా పోలీస్ స్టేషన్ ను తీసుకువచ్చారే గాని దాన్ని చట్టం చేయలేదన్నారు. ఆనాడు అసెంబ్లీలో ఇద్దరు గా ఉన్న మహిళలు నేడు 21 మంది ఉన్నారన్నారు. ముందుగాఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గంలో స్వయం శక్తిగా ఎదుగుతూ సమాజ సేవ చేస్తున్న ముగ్గురు మహిళలకు సన్మానం చేశారు. అంగన్వాడి ఉద్యోగి రమాదేవి, సేంద్రియ వ్యవసాయంతో పలువురుకు ఆదర్శంగా నిలుస్తున్న సిరిపురపు లక్ష్మి దుప్పాడ, చెల్లూరు గ్రామానికి చెందిన గోగాడ బంగారమును సన్మానించడం జరిగింది. విజయనగరం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనురాధ బేగం సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కళా

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం పూర్తిచేస్తూ రాష్ట్రంలో మాట మీద నిలబడ్డ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం చీపురుపల్లిలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదటిగా సెప్టెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పెన్షన్లను ఎమ్మెల్యే కళా వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలంటూ అధికారులకు నిర్వాహకులకు పిలుపునిచ్చారు అనంతరం చీపురుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నిర్మించనున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండింటిని ముందు తీసుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ప్రభుత్వ మాజీ విప్ గద్దె బాబురావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామనాయుడు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి హేమ సుందర్, తాసిల్దార్ ధర్మరాజు, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి అన్న పదానికి నిర్వచనం సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-తెర్లాం: రాష్ట్రంలో అభివృద్ధి అన్న పదానికి నిర్వచనం గా నిలిచిన మహానుభావులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనే బొబ్బిలి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే బేబీ నాయనా అన్నారు. సోమవారం తెర్లాం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బేబీ నాయనా మాట్లాడుతూ1995 సెప్టెంబర్1 మొట్టమొదట ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి ప్రమాణ స్వీకారం చేశారని ఆయన తెలిపారు.30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణల, దార్శిని కథ, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనం గా ఆయన నిలిచారని తెలిపారు. తెలుగుజాతి క్యా తిని ప్రపంచవ్యాప్తంగా చేశారని ఆయన తెలిపారు. పరిపాలనలో సాంకేతికత తీసుకువచ్చి న దిక్సూచి అని, క్రమశిక్షణ, ఆరోగ్య క్రమశిక్షణ యొక్క విలువ తెలిపిన మహా వ్యక్తి అని ఆయన అభివర్ణించారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు ఎదిగిన మహా వ్యక్తి అని ఆయన సేవలో ఎల్లవేళలా రాష్ట్రానికి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ ఎస్ వెంకట్ నాయుడు, తెర్లాం పిఎసిఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచులు కరణం రమేష్, ఎం. శంకర్రావు, లింగాపురం మాజీ సర్పంచ్ బూరాడ భాస్కరరావు పాల్గొన్నారు.

గోవా గవర్నర్ అశోక్ ను కలిసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : గోవా రాష్ట్ర గవర్నర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజు ను సోమ వారం అశోక్ బంగ్లాలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

రానున్న మూడు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: మయన్మార్ తీరప్రాంతం మరియు దానికి ఆనుకుని ఉన్న ఈశాన్య బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని, ఉపరితల ఆవర్తనం వలన వచ్చే మూడు రోజులు విజయనగరం జిల్లాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు ఈసందర్భంగా రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు , తహసీల్దార్ల కార్యాలయాలు, మరియు నగరపాలక సంస్థ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి 24 గంటలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు 08922-236947 సమాచారం అందజేయాలని జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖలకు కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి నష్టం వాటిల్లినచో dsuperintendent123 @gmail.com కు వివరాలు మెయిల్ ద్వారా తెలియజేయాలని కలెక్టర్ కోరారు.

బాలాపూర్ మూవింగ్ గణనాధుని వద్ద అక్షరాభ్యాసాలు

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్ : నగరంలో 50 డివిజన్ వైయస్సార్ నగర్ లో ఏర్పాటు చేసిన బాలాపూర్ మూవింగ్ గణేష్ ఉత్సవాలు అంబరాన్ని తాకేలా ఆకట్టుకుంటున్నాయి. చెవులు ఊపుతూ కళ్ళు తెరుస్తూ గణనాథుడు భక్తులను ఆశీర్వదించడం ఇక్కడి ప్రత్యేకత. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు సోమవారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. యూత్ లీడర్ చెర్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ కుర్రోళ్లు బి. వినోద్,బి.సత్యనారాయణ రాజు, బి.గణేష్, బి.రమేష్, బాషా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల ముఖ్యమంత్రిగా చంద్రన్న ఘనత సుసాధ్యం : డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం ఇదే రోజున బాధ్యతలు చేపట్టారని జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున గుర్తు చేశారు. సోమవారం నాడు చీపురు పల్లిలోని తన నివాసములొ ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం తీసుకువచ్చిన సుమారు 30అతి కీలకమైన పథకాలు, ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్న అన్నారు. దేశంలోనే సంచలనం రేపిన ప్రజల వద్దకు పాలన కార్యక్రమం చంద్రన్న పాలనలోనే జరిగిందన్నారు. అదే విధముగా ప్రజల భాగస్వామ్యం తో జన్మభూమి కార్యక్రమం నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు.ప్రజా చైతన్యంతో పరిసరాల పరిశుభ్రత అనే కార్యక్రమం చంద్రన్న పాలనలోనే సాధ్యపడింది అన్నారు. అంతే కాకుండా బాలికా విద్యకు ప్రాధాన్యం, మహిళలకు దీపం పథకం వంటి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కు తుందన్నారు. ఇదిలా ఉండగా కులవృత్తులకు గౌరవం-బిసిలకు ఆదరణ పథకం వంటి సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశారన్నారు. దళితుల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు అమలు చేశారన్నారు. బిసిలకు,

మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు నాయుడు చేసిన కృషి హర్షణీయమన్నారు. మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతి కోసం ప్రత్యేక చట్టాలను తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన ఆయన పాలనలోనే సాధ్యపడింది అన్నారు ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం,టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ,గ్రామగ్రామాన రోడ్లు అభివృద్ధి కొరకు చంద్రబాబు పాలనలో సాధ్య పడిందన్నారు. ఐటీకి ప్రాధాన్యత -హైటెక్ సిటీ నిర్మాణ ము ము పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్‌లు, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్‌ల ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని ఆయన గుర్తు చేశారు, అంతేకాకుండా, విజన్ 2020తో పాలనకు కొత్త రూపు తీసుకు రావడంతో పాటు విద్యా రంగంలో మార్పులు - 1.80 లక్షల టీచర్ల నియామకం-నాలెడ్జ్ ఎకానమీకి చంద్రన్న నాంది పలికారు అన్నారు. స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం - దేవాలయాల పరిరక్షణ, డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం చేయడం చంద్రబాబు పాలనలోనే సాధ్యపడింది అన్నారు. డిజిటల్ కరెన్సీ కమిటీకి నేతృత్వం స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం, అన్నా క్యాంటీన్ లు నిర్వహణ రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తీసుకువచ్చింది చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. అన్నదాతకు అండ - రైతులకు సబ్సిడీలు, యాంత్రీ కరణ, సాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం కల్పించారన్నారు నదుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు, రియల్ టైం గవర్నెన్స్ - పారదర్శక పాలన అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం తో పాటు 30 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల ముఖ్యమంత్రి ప్రత్యేకించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కొరకు ప్రస్తుతం పి ఫోర్ విధానాన్ని అమలు చేయడం హర్షనియమన్నారు.

డ్రోన్స్ ద్వారా పిచికారి చేయడంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం గ్రామపంచాయతీ సచివాలయం వన్ లో రైతులకు డ్రోన్స్ ద్వారా పురుగు మందులు పిచికారి చేయడంపై అవగాహన కార్యక్రమం ను సోమవారం గజపతినగరం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ ఏడిఏ నిర్మల జ్యోతి రైతులకు వివరించారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాలను ఎలా ఉపయోగించడం పెట్టుబడి ఖర్చులు తగ్గించడమే కాకుండా, అధిక దిగుబడి కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ నాయుడు, వీపీఏ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : భారత దేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులన్న రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఇన్ఫైట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొర్లె చిన్నం నాయుడు, న్యాయవాది పెనుమత్స కరుణాకర్ అన్నారు. స్థానిక కేంద్రీయ విద్యాలయంలో ఇన్ఫైట్ సంస్థ ఆధ్వర్యంలో రాజ్యాంగం-సౌభ్రాతృత్వం అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్ మోదీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - లక్కవరపుకోట : కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం విజన్ ఉన్న నాయకుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆమె చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ 30 ఏళ్లుపూర్తయిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం వల్ల లబ్ధి పొందిన కోట్లాదిమందిలో తాను ఒకటినని ఎమ్మెల్యే లలిత కుమారి అన్నారు. క్వాంటం వ్యాలీ సదస్సులు పాల్గొన్న అందరూ సీఎం చంద్రబాబును చూసి ఎంతో గర్వపడతారు అన్నారు. విజనగన్న నాయకుడు అధికారంలో ఉంటే ఎన్ని గొప్ప కార్యక్రమాలు జరుగుతాయో ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో తెలుగు రాష్ట్రాలు ప్రజలు ఇప్పటికే కల్లార చూశారన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రజలను బాధ్యతగా భావిస్తే చంద్రబాబు ప్రజల బాధ్యతతో పాటుగా అభివృద్ధిని కూడా చేసి చూపించారని అభివృద్ధికి నిలువెత్తు చిరునామా చంద్రబాబు అని ఆమె కొనియాడారు కొనియాడారు. చంద్రబాబు అంటే కోట్లాది తెలుగు ప్రజల నమ్మకమని ఆయన సీఎం అవ్వడం అనేది తెలుగు ప్రజల భాగ్యమని ఎమ్మెల్యే లలిత కుమారి అన్నారు. నాడు హైదరాబాదును విశ్వ నగరంగా ఎలా అభివృద్ధి చేశారో నేడు వైజాగ్ అమరావతి రాష్ట్రంలో పలు ప్రాంతాలను విశ్వ నగరాలుగా అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు విజయవంతం అవుతున్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని కూటమిపాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబు పాలనాదక్షతకు నిదర్శనమని ఎమ్మెల్యే లలిత కుమారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీఏ రాంప్రసాద్, కొత్తవలస ఏఎంసీ ఛైర్మన్ చక్కాకుల మల్లు నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు కరేట్లు ఈశ్వరరావు, ఆది ఎంపీపీ కొల్లి రమణమూర్తి, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయుడు, పాతంపేట సర్పంచ్ కొరుప్రోలు ముత్యాల నాయుడు, లచ్చంపేట సర్పంచ్ భూమిరెడ్డి ఎర్రయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో రాదమాధవ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో చీపురుపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ పొలిట బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ వైసీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చి ఇంటికి పరిమితం చేసిన వారి బుద్ధి మారలేదు, ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోండి అంటూ కిమిడి పలికారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నాం అని కిమిడి అన్నారు, రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోంది అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు అని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి ఆ నాయకులు వచ్చారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారు అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి,సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించాం అని అన్నారు. - ఎన్టీఆర్ భరోసా - ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నాం అన్నారు. - మెగా డీఎస్సీ ద్వారా - 16వేల 347 టీచర్ పోస్టులు ఇచ్చాము అని అన్నారు. - మహిళా పారిశ్రామిక వేత్తల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎం ఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారు - మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా 20 లక్షల వరకు రుణాలు, అందులో 10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తున్నా మన్నారు - మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యం ఇస్తుంది అని తెలిపారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారు. అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

పారిశుధ్య పని తీరు పరిశీలన

విశాలాంధ్ర - విజయనగరం : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సోమవారం విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పని తీరును గమనించారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అమలు తీరును గమ నించారు. పింఛన్ దారులకు సకాలంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధి దారు లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గంటకు నమోద వుతున్న పింఛన్ల పంపిణీ శాతాన్ని పరిశీలించారు.అలాగే అన్న క్యాంటీన్‌ను సంద ర్శించారు. ప్రజలకు అందుతున్న ఆహారం, నాణ్యత తదితర విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో రంగప్పవలస గ్రామంలో సోమవారం బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు (బేబినాయన) పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్దులకు పెన్షన్‌లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బొబ్బిలి ఏఎంసి ఛైర్మన్ వెంకటనాయుడు, తెర్లాం సొసైటీ అధ్య క్షులు వెంకటేశ్వరరావు, ఎండిఓ ఆర్.రాంబాబు కింద స్థాయి సిబ్బంది, రంగప్ప వలస గ్రామ సర్పంచ్ శనపతి రాంబాబు, మర్రాపు శంకర్రావు, కరణం రమేష్, పలు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు పెన్షన్ పంపిణీలో పాల్గొన్నారు.

పండగ వాతావరణంలా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ : 29 గ్రామ పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలా నెలకొంది. సోమవారం ఉదయం 6గంటల నుండి ఆయా సచివాలయ సిబ్బందిచే గ్రామంలో గల పింఛన్ లబ్ధిదారులైన వృద్దులు, వికలాంగులు, విడో మహిళలుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ లను అందించారు. అలాగే ఈ పింఛన్ పంపిణీలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, కోపరేటివ్ డైరెక్టర్ గుంటపల్లి దేముడు నాయుడు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.10 వేలు జరిమానా

విశాలాంధ్ర - రామభద్రపురం : మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపినందుకు ఒక వ్యక్తికి 10000 రూపాయలు జరిమన విధించారని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండ కెంగువ గ్రామానికి చెందిన అంపోలు జనార్దన్ రావు ఇటీవల కొండ కెంగువా జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆయనకు బ్రీత్ అనలైజర్ పెట్టి తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నాడని నిర్ధారణ అయింది. ఆయనపై డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసు నమోదు చేయగా సోమవారము సాలూరు మెజిస్ట్రేట్ హర్షవర్ధన్ పదివేల రూపాయలు జరిమను విధించార అని తెలిపారు.

10 నుంచి 14 వరకు విజయనగరం క్రైస్తవ మహా సభలు

సంఘ మిత్ర డా. ఆర్ఎస్ జాన్ వెల్లడి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మత సామరస్యానికి నెలవైన విజయ నగరంలో అతి పెద్ద క్రైస్తవ సమాజంగా పేరెన్నికగన్న సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ (ఎస్ఎంబి) చర్చ్ 150 వసంతాల వేడుకలు జరుపుకోవడం క్రైస్తవ సమాజానికి సంతోషకరమైన శుభవార్త అని వేడుకల నిర్వాహక ప్రతినిధి, సంఘమిత్ర డాక్టర్ ఆర్ ఎస్ జాన్ పేర్కొన్నారు. సిమ్స్ 150 వసంతాల వేడుకల నిమిత్తం డాక్టర్ ఆర్ ఎస్ జాన్ నేతృత్వంలో సోమవారం సిమ్స్ చర్చ్ లో విజయనగరం జిల్లాలోని వివిధ క్రైస్తవ సంఘాల దైవజనులతో ప్రత్యేక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం దైవజనులు రెవరెండ్ వై ప్రభాకర్, బిఎం రాజు, పాస్టర్లు మధుసూదన్ రావు, ఆనంద్, మధు, టి ఆనందరావు, పట్నాల పైడిరాజు తదితరులతో కలిసి సిమ్స్ వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ జాన్ మాట్లాడుతూ.. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన విజయనగరం సిమ్స్ చర్చ్ 1875 లో స్థాపితమై ఈనెల పదో తేదీ నాటికి 149 వసంతాలు పూర్తి చేసుకుని, 150 వ వార్షికోత్స వంలోకి అడుగుపెట్టడం శుభదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ ఉత్సవాలను విజయనగరం క్రైస్తవ సమాజానికి తలమానికంగా అత్యంత ఘనంగా నిర్వహించ తలపెట్టామన్నారు. అందులో భాగంగా ఈ నెల పదో తేదీ ఉదయం 9 గంటల నుంచి 14 వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఐదు రోజుల పాటు 'విజయనగరం క్రైస్తవ మహా సభలు ' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రైస్తవ మహా సభలకు ప్రముఖ దైవజనులైన రాజమండ్రి జాన్ వెస్లీ, మదనపల్లి రాజ శేఖర్, పలమనేరు వేద నాయకం, బెంగళూరు బెన్నీ ప్రసాద్, తిరుపతి హేమలత ప్రభ, హైదరాబాద్ వడ్డే నవీన్, రాజమండ్రి ఆర్థర్ ప్రసాద్, విజయనగరం వై ప్రభాకర్ తదితరులు హాజరై తమ వాక్య సందేశాల ద్వారా క్రైస్తవ సమాజాన్ని చైతన్య పరచనున్నట్లు జాన్ పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఈ 150 వసంతాల వేడుకల్లోనే ' సౌత్ ఇండియా యూత్ కన్వెన్షన్ ' ను సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంకి దక్షిణాది రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యువత పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రూ. 10 వేలు, 5 వేలు , 3 వేలు చొప్పున బహుమతులతో బైబిల్ రిఫరెన్స్(ఒక్కరు), బైబిల్ క్విజ్(ముగ్గురు), గ్రూప్ సింగింగ్ (ఐదుగురు) వంటి ఆధ్యాత్మిక పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక వేడుకల కోసం సిమ్స్ జూబ్లీ కమిటీను ఏర్పాటు చేశామని ఛైర్మన్ గా ఏం ఏ నాయుడు, సెక్రటరీ గా టి ఆనంద్ రావు, ట్రెజరరీ గా జీ సుగుణాకర్ రావు, కన్వీనర్ గా ఆర్ ఎస్ ఏ కుమార్, కో కన్వీనర్ గా కే రాజ్ కుమార్, ఎడ్వైజర్ గా ఏఫ్రాయిం పట్టా, కో ఎడ్వైజర్ గా కే సుకుమార్, వర్షిప్ లీడర్ గా ఆర్ ఆశా జాన్ వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా క్రైస్తవ సోదరులతో పాటు మతాలకు అతీతంగా సర్వజనుల్ని ఈ మహా సభలకి ప్రేమతో ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఎస్ జాన్ పిలుపునిచ్చారు.

బ్రహ్మాస్త్రం కషాయంతో ఆకు ముడత పురుగు నివారణ

విశాలాంధ్ర - వేపాడ : వరి చేలలో వచ్చే ఆకు ముడత పురుగు నివారణకు బ్రహ్మాస్త్రం కషాయం ఎంతగానో ఉపయోగపడుతుందని వీఏఏ కోమలత అన్నారు. మండల కేంద్రమైన వేపాడ గ్రామంలో వరిలో వచ్చే ఆకు ముడత మరియు రసం పీల్చే లార్వా పురుగులను నివా రించడానికి బ్రహ్మాస్త్రం కషాయాన్ని తయారు చేశారు. ఈ బ్రహ్మాస్త్రం కషాయం తయారీకి 10 లీటర్ల ఆవు మూత్రం 5రకాల చేదుగా వగరుగా ఉన్న ఆకులను 2కేజీలు చొప్పున 10 కేజీల ఆకులను మెత్తగా దంచి ఆవు మూత్రంలో మరిగించాలి. ఈ ద్రావణం రెండు మూడు పొంగులు వచ్చేవరకు మరిగించాలి. తరువాత దానిని 24గంటలు చల్లారిన తర్వాత ఒక ఎకరా పొలానికి మూడు లీటర్ల బ్రహ్మాస్త్రం ద్రావణాన్ని వంద లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా చేయడం వలన రైతులకు పురుగుమందులు ఖర్చులు తగ్గి లాభదాయకంగా మారుతుందన్నారు. రైతులు ప్రకృతి పరమైన కషాయాలను వాడాలని అలాగే రైతులందరూ ఈ విధంగా చేసుకుంటే మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ యూనిట్ ఇంచార్జ్ రామలక్ష్మి ఐసిఆర్పిలు పద్మ శ్రీను మహిళా రైతులు హాజరయ్యారు.

పాలవలసలో అన్న సమారాధన

విశాలాంధ్ర - గుర్ల : వినాయక ఉత్సాహోల్లో భాగంగా మండలంలో పాలవలసలో సోమవారం రేసు యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. పెద్దవీధిలో జరిగిన అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రేసు యూత్ సభ్యులందరూ పాల్గొన్నారు.

సెల్ఫ్ డిఫెన్సె టెక్నిక్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తెర్లాం జెడ్పి హైస్కూల్‌లో పిడిలతో విద్యార్థునుల అందరికి సెల్ఫ్ డిఫెన్సె టెక్నిక్స్ నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ అధికారి తీర్ధాదరావు, హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పిడి లు, కే.శ్రీనివాస్ మాస్టర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - తెర్లాం : మండలం పెరుమాలి గ్రామానికి చెందిన పొడ్ల రాము 23 సంవత్సరాలు తండ్రి పరశు రాములు ట్రాక్టర్ తిరగబడి ఇంజన్ కింద పడి మరణించాడు రాజం ఏరియా హాస్పిటల్‌కి తీసుకు వెళుగా మరణించారని డాక్టర్ ధృవీకరించారు. పంచినామా నిమిత్తం రాజాం హాస్పిటల్ ఉంచారు స్థానికులు అనుకుంటున్నా సమాచారం.

యూరియా కొరత లేకుండా చూడాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర - రాజాం : రాజాం నియోజకవర్గంలో యూరియా కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చేం నాయుడు కు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నిమ్మాడ గ్రామంలోని మంత్రి నివాసం వద్ద సోమవారం నాడు మంత్రి కు ఆయన వినతిపత్రం సమర్పించారు.వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా సరిపడా యూరియాను కేటాయించాలని కోరారు.వ్యవసాయ పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే పంటల దిగుబడి తగ్గి అరుగాలం కష్టపడి పండించిన పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల వ్యవసాయ పంటల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత లేకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన మంత్రి ని కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంతకవిటి పిఎసిఎస్ ఛైర్మన్ చెలికాని మహేష్, మడ్డువలస ప్రాజెక్ట్ నీటి సంఘం అధ్యక్షులు పున్నాన రామినాయుడు, వావిలపల్లి రమేష్, గార గున్నం నాయుడు, కురిటి అప్పలరాజు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లు జీతాలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : 18 నెలలుగా పెండింగ్లో ఉన్న గ్రీన్ అంబాసిడర్లు జీతాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని దానికి సిఐటియు నాయకులు బలస శ్రీను అన్నారు సోమవారం గ్రీన్ అంబాసిడర్. అంబాసిడర్లకు మండల పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీవో రత్నముకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లతో రోజంతా వెట్టిచాకిరి చేయించుకొని వారికి జీతాలు ప్రభుత్వము చెల్లించకపోవడం చాలా దారుణమని అన్నారు. గ్రామాలలో ఉన్న చెత్త చెదారం లేకుండా శుభ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు వేయకపోతే వారి యొక్క కుటుంబ పోషణ ఏ విధంగా గడుస్తుందని ప్రశ్నించారు. జీతాలు సర్పంచులు ఖాతాలలో కాకుండా నేరుగా గతంలో మాదిరిగానే గ్రీన్ అంబాసిడర్ల ఖాతాలలో జమ చేయాలని కోరారు. పంచాయతీలలో సర్పంచులు పెత్తనం గ్రీన్ అంబాసిడర్ పై ఎక్కువ అవుతుందని కొంతమంది సర్పంచులు గ్రీన్ అంబాసిడర్ లపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గ్రీన్ అంబాసిడర్ లో జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ కారంగ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలతో మహిళలకు చైతన్యం : డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం ఇదే రోజున బాధ్యతలు చేపట్టారని జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున గుర్తు చేశారు. సోమవారం నాడు విజయనగరంలోని డీసీసీబీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా చంద్రబాబు ప్రజా సంక్షేమం కోసం తీసుకువచ్చిన సుమారు అతి కీలకమైన పథకాలు, ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నయిని అన్నారు. దేశంలోనే సంచలనం రేపిన ప్రజల వద్దకు పాలన కార్యక్రమం చంద్రన్న పాలనలోనే జరిగిందన్నారు. అదే విధముగా ప్రజల భాగస్వామ్యం తో జన్మభూమి కార్యక్రమం నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ప్రజా చైతన్యంతో పరిసరాల పరిశుభ్రత అనే కార్యక్రమం చంద్రన్న పాలనలోనే సాధ్యపడింది అన్నారు. అంతేకాకుండా బాలికా విద్యకు ప్రాధాన్యం , మహిళలకు దీపం పథకం వంటి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇదిలా ఉండగా కులవృత్తులకు

గౌరవం- బిసిలకు ఆదరణ పథకం వంటి సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశారన్నారు. దళితుల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు అమలు చేశారన్నారు. బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు నాయుడు చేసిన కృషి హర్షణీయమన్నారు. మైనారిటీలకు సంక్షేమం, భద్రత, ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతి కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. విద్యుత్ రంగ సంస్కరణల అమలు, ఫలితాల సాధన ఆయన పాలనలోనే సాధ్యపడింది అన్నారు. ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ,గ్రామగ్రామాన రోడ్లు అభివృద్ధి కొరకు చంద్రబాబు పాలనలో సాధ్యపడిందన్నారు. డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం, అన్నా క్యాంటీన్ లు నిర్వహణ రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తీసుకువచ్చింది చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. అన్నదాతకు అండ- రైతులకు సబ్సిడీలు, యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం కల్పించారన్నారు.నదుల అనుసంధానంలో విజయం, అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు, రియల్ టైం గవర్నెన్స్ పారదర్శక పాలన అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం తో పటు 30 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల ముఖ్యమంత్రి ప్రత్యేకించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కొరకు ప్రస్తుతం పి4 విధానాన్ని అమలు చేయడం హర్షనియమన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు అవ్వండి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వై.ఎస్.అర్ నగర్‌లో ఏబీ ఛారిటబుల్ ట్రస్ట్, డి-కింగ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురాన అయ్యలు ముఖ్య అతిధిగా పాల్గొని రక్తదాతలకు అభినందనలు తెలిపి, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ టి.శ్రీనివాసరావు, ఏబీ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎం.ఎస్.శ్వారూప్, వైఎస్ఆర్ నగర్ జనసేన నాయకులు పిడుగు సతీష్, పిడుగు రాజ్యలక్ష్మీ, టిడిపి నేతలు తోట రమేష్, జి.చిట్టి రాజు, వైకాపా నేత తోసంగి రెడ్డి, వై ఎస్ ఆర్ నగర్ యువత దుర్గ ప్రసాద్, బుల్లెట్ శ్రీను సాయి, బల్ల గౌరీ శంకర్, బండారువంశీ, భాస్కర్, విగ్నేష్, చరణ్, భాను, వర్ధన్, కళ్యాణ్, విక్రమ్, స్వామి, సందీప్, చిట్టి, రవి, జయంత్, రాజేష్, విక్కీ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే కోండ్రు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాజాం : దేశంలో విజనరీ నాయకుడగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక గుర్తింపు ఉందని స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు చంద్రబాబునాయుడు తొలిసారిగా సిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి గూర్చి తపించే నాయకుడు చంద్రబాబు అన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల్లో ఆర్థికాభ్యున్నతి తీసుకు వచ్చారని, హైదరాబాద్లో హైటెక్ సిటీ నిర్మించారని, నదుల అనుసంధానం చేశారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని ప్రశంసించారు.

రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధికి రాజాంలో అందుబాటులో వైద్యం

విశాలాంధ్ర.రాజాం : పట్టణ, గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం చేతులు, కాళ్ళలో నొప్పి, కీళ్లలో నొప్పులు వంటి వ్యాధులు సంభవిస్తున్నాయి. అయితే ఆర్థరైటిస్ ప్రాబల్యం ఇటీవల మరింత పెరిగింది. దీంతో యువతలో కూడా ఈ లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనిని రుమటాయిడ్ ఆర్థరైటిస్ అంటారు.ఈ వ్యాధి లక్షణాలు మీలో కూడా కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిదన్నారు సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి తీవ్రమైన సమస్యగా మారుతుంది. వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలన్నారు. ముఖ్యంగా 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయసున్న వారిలో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా అందరిలో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. అలసట, జ్వరం, ఆకలి లేకపోవడం, కీళ్ల నొప్పులు, ఇవన్నీ ఆర్థరైటిస్నొప్పి కారణాలు. అసలు రుమటాయిడ్ ఆర్థరైటిస్ అంటే ఏమిటంటే.. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక రకమైన ఆటో ఇమ్యూన్ వ్యాధి. బయటి సూక్ష్మజీవుల నుంచి మానవ శరీరాన్ని రక్షించే రోగనిరోధక వ్యవస్థ దాడి చేసి శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. దీని వల్ల ఈ వ్యాధి వస్తుందని డాక్టర్ . ఎర్ల దిలీప్ రాజ్ ఆదివారం రాజాం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఇది మన శరీరంలోని ఇతర భాగాలను ప్రభావితం చేస్తుంది. చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, గుండె, రక్తనాళాల్లో కూడా సమస్యలు రావచ్చు. అయితే ఈ వ్యాధి రావడానికి సరైన కారణం అంటూ ఏమీలేదు. పర్యావరణ కారనాలు ఈ వ్యాధికి కారణం కావచ్చన్నారు.సాధారణంగా ముసలి వయసులో కీళ్లనొప్పుల సమస్యలు వస్తుంటాయి. దీనిని వాత వ్యాధి సమస్య అంటారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ చేతులు, కాళ్ళలో నొప్పి, కీళ్లలో నొప్పులు వంటి సంభవిస్తుంటాయి. అయితే ఆర్థరైటిస్ ప్రాబల్యం ఇటీవల మరింత పెరిగిందని, ఈ వ్యాధికి తగిన చికిత్స ప్రస్తుతం రాజాంలో అందుబాటులో తెచ్చామని, మెయిన్ రోడ్డు అక్షయ గ్రాండ్ హోటల్ లో వెనుక లో ఉన్న 10 నెంబర్ షాప్ లో ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉంటామని, ఈ అవకాశాన్ని రాజాం పరిసర ప్రాంత ప్రజల వినియోగించుకోవాలని డాక్టర్ ఎర్ల దిలీప్ రాజ్ తెలిపారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సెప్టెంబరు 1, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగావిని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధితఅధి ,కారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 28 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయాఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 5, కుటుంబ కలహాలకు సంబంధించినవి 8, మోసాలకు పాల్పడినట్లు ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఆర్థిక రంగంలో ఎల్ఐసి పాత్ర కీలకం

విశాలాంధ్ర-గరివిడి: భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గరివిడి బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీపురుపల్లి డి.ఎస్.పి. శ్రీ ఎస్. రాఘవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఎస్.రాఘవులు మాట్లాడుతూ, ఎల్ఐసి దేశ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలుస్తూ, కోట్లాది కుటుంబాలకు భద్రత కల్పిస్తున్నందుకు ప్రభుత్వం గర్వపడే స్థాయిలో ఉందని కొనియాడారు. ఎల్ఐసి విశిష్టతను, సామాజిక భద్రతలో దాని పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులకు నమ్మకమైన సేవలు అందించి, పాలసీదారుల నమ్మకాన్ని చూరగున్నదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రాంచ్ మేనేజర్ బోని వెంకట కుమార్ మాట్లాడుతూ, "కష్టమర్ల నమ్మకం, సేవా నిబద్ధతే ఎల్ఐసి విజయానికి మూలాధారం" అని తెలిపారు. క్లాస్ వన్ అధికారుల ప్రతినిధులు జె. జె. రామారావు, ఎస్.కృష్ణ ప్రసాద్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు సిద్ధార్థ,వెంకటేష్, ఏజెంట్స్ అసోసియేషన్ ప్రతినిధి నడిమిటి సత్యనారాయణ, డి. ఓ ల అసోసియేషన్ ప్రతినిధి ఎం.పీ నాయుడు,తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రోగ్రామర్ కంది.సత్యనారాయణమూర్తి వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఎల్ఐసి ఉద్యోగి చంద్రశేఖర్ను అతిథులు సత్కరించారు.అలాగే పలువురు ప్రముఖులు, సిబ్బంది మాట్లాడి, ఎల్ఐసి మరిన్ని సంవత్సరాలు ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

ఎం ఎల్ ఏ కప్ జిల్లా కబడ్డీ జట్టులో మొదటిస్థానం సంపాదించిన సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా కబడ్డీ జట్టులో ఎం ఎల్ ఏ కప్ కోసం సత్య డిగ్రీ & పీజీ కళాశాల విద్యార్థులు నలుగురు ఎంపిక కావడం ఈ పోటీలలో మొదటిస్థానం , కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం బి.కాం చదువుతున్న విద్యార్థి ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యం లో తిరుపతి లో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో తృతీయ స్థానం సంపాదించి కాంస్య పతకం సంపాదించారు. ఈ విద్యార్థులు జిల్లా తరుపున విశాఖపట్నం జిల్లా మునగపాక లో స్త్రీ, పురుషులు కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని మొదటి స్థానం సంపాదించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడా ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయి కబడ్డీ జట్టు తరపున మరియు ఖాజా అనే విద్యార్థి బాక్సింగ్ లో ప్రతిభ ను చూపించడం విద్యార్థుల కృషి, కోచ్ మార్గదర్శకత్వం, మరియు కళాశాల మేనేజ్మెంట్ ప్రోత్సాహం వల్ల సాధ్యమైందని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ. ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రానున్న కాలంలో మంచి ప్రదర్శన చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

వచ్చే విద్యాసంవత్సరం నాటికి గిరిజన విశ్వవిద్యాలయం సిద్ధం

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-విజయనగరం: వచ్చే విద్యాసంవత్సరం నాటికి దత్తిరాజేరు, మెంటాడ మండలాల్లో నిర్మాణంలో ఉన్న కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ భవనాలు వినియోగానికి సిద్ధం అవుతాయని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. 2027 జూన్ నాటికి మొత్తం ఫేజ్ 1 పనులు పూర్తి కానున్నాయని తెలిపారు. విజయనగరం గాజులరేగ సమీపంలోని ప్రస్తుత గిరిజన విశ్వవిద్యాలయాన్ని సోమవారం సాయంత్రం మంత్రా సందర్శించారు. అక్కడి వైస్ ఛాన్సలర్ టి.శ్రీనివాసన్, ఇతర విభాగాధిపతులతో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణంపై సమీక్షించారు. ప్రస్తుత భవనాల నిర్మాణం, ఇతర అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ను తిలకించారు. యూనివర్సిటీ సమస్యలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్నయూనివర్సిటీకి విద్యుత్, త్రాగునీటి సరఫరాపై ఆరా తీశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్నఇక్కడి క్యాంపస్లో నిర్వహిస్తున్న తరగతులు, గ్రూపులను, విద్యార్థులకు వసతి సౌకర్యాలు, సిబ్బంది, అధ్యాపకుల సంఖ్య తదితర అంశాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ట్రైబల్ యూనివర్సిటీకి జాతీయ రహదారినుంచి అప్రోచ్ రోడ్డును నిర్మించాలని, యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లను వెలుపలకు జరపాలని ప్రతినిధులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, యూనివర్సిటీ భవన నిర్మణాన్ని నాణ్యతతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి కొత్త భవనాల్లో తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో విసి శ్రీనివాసన్తోపాటు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మిశ్రా, ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ పికె దాస్, డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ వి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పట్టణాల్లో, గ్రామాల్లో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుంది. అందులో భాగంగా సోమవారం సీ.ఎం.ఆర్ ప్రక్కన ఉన్న వి.ఆర్ గ్రాండ్ నందు విజయనగరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకుల సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను ఏడాది కాలం పూర్తి అవుతున్న ప్రజలకు అందజేయలేకపోతున్నారని, ప్రజలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సతశాతం ప్రజలకు అందింతవరకు మా ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. విజయనగరం మండలంలో 22 పంచాయతీలోగాను 14 పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కెల్ల త్రినాధరావు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు డోలా మన్మధ కుమార్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారి రాంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు వైసిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతంలోకలలు కనడానికి ధైర్యం చేయు అనే అంశం పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం లో భాగంగా " కలలు కనడానికి ధైర్యం చేయు, సాధించడానికి ప్రయత్నించు " అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి లైఫ్ కోచ్,ట్రైనర్, రచయిత ఉదయ్ కుమార్ అలజంగి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగాఆయన విద్యార్థులతో మాట్లాడుతూ, బద్ధకం జీవిత ఆశయాన్ని, కోపం తెలివిని నాశనం చేస్తాయని, సామాజిక మాధ్యమాలపై ఎక్కువ సమయాన్ని వృధా చేయకుండా వాటిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకోవాలని తెలియజేసారు. జీవితంలో మనం దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి, ఏ విషయానికి తక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి అనే అంశాన్ని ఒక కథ ద్వారా విద్యార్థులకు అర్థం అయేలా వివరించారు. జీవితంలో పరివర్తనం చెందాలంటే కొన్ని నియమాలు పాటించాలని. అవి సోషల్ మీడియా వాడకాన్ని పరిమితం చేయండం, ఓవర్ గేమింగ్ పట్ల జాగ్రత్త వహించండం, మీ తోటి స్నేహితుల ఒత్తిడిలకు లోను కాకండా ఉండటం, అనవస రమైన విషయాలకు వద్దు అని చెప్పడం నేర్చుకోవడం మరియు ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం ఉన్న వ్యక్తులతో స్నేహం చేయాలన్నారు.విజయం సాధించడానికి గల ఉత్తమైన మార్గాలువిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

ప్రశాంతమైన జిల్లాగా పేరును నిలబెడదాం

కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: విజయ నగరం జిల్లా చాలా ప్రశాంతమైనదని, ఆ పేరును నిలబెట్టుకునేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా శాంతి కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా చాలా ప్రశాంతమైన జిల్లా అని పేర్కొన్నారు. మన జిల్లాలో ఎలాంటి అల్లర్లు జరగకపోయినప్పటికీ మన బాధ్యతగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ నెలలో వినాయక నిమజ్జనం, దసరా ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగలు ఉన్న కారణం,గా అవన్నీ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేటట్లు చూడాలని కోరారు. వేరే మతానికి సంబంధించిన పొరపాట్లను సర్దుకుపోవడం, శాంతి, సామరస్యం ద్వారా ఎలాంటి అల్లర్లు జరగకుండా చూడవచ్చని సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మన జిల్లా శాంతి జిల్లా అని, మతపరమైన గొడవలు జరగకుండా చూడాలని కోరారు. ఇంతవరకు జిల్లాలో ఎటువంటి గొడవలు జరగలేదని, ఇకపై కూడా ఎలాంటి గొడవలు జరగకుండా ఇదే శాంతిపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ఏ చిన్న పొరపాటు జరిగిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఏదైనా అసత్య ప్రచారాలు సోషల్ మీడియా ద్వారా లేదా వాట్సాప్ గ్రూపుల్లో తెలుసుకొని ఆవేశపడి గొడవలు చేయకుండా పోలీసులకు తెలియజేయాలని కోరారు. పోలీసు వారిచ్చిన సూచనలను పాటించాలన్నారు. సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ, ఇప్పటివరకు అన్ని పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయని, ఇక ముందు కూడా అలానే జరగాలని కోరారు. తాసిల్దార్లు, ఎస్ హెచ్ ఓ లు, ఒక జట్టుగా సమన్వయంతో ఉండాలని, పండుగలు శాంతియుతంగా జరిగేటట్లు చూడాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ మత సంఘాలకు సంబంధించిన ప్రతినిధులు మాట్లాడుతూ, శాంతియుత జిల్లా అని ఎలాంటి అల్లర్లు జరగవని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిఎస్పి ఎస్ శ్రీనివాస్ రావు, జిల్లా మైనారిటీ ఆఫీసర్ కుమారస్వామి వివిధ మత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయం కు బంగార్రాజు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-భోగాపురం : తగరపువలస లో భక్తుల సంకల్పంతో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ శ్రీ కర్రోతు బంగార్రాజు ఆర్థిక సహాయం అందించారు.పోలిపల్లిలో బంగార్రాజు స్వగృహం నందు ఆలయ నిర్మాణ నిమిత్తం లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని, బంగార్రాజు సహృదయతను అభినందించారు. భక్తుల సేవలో, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో తన వంతు పాత్ర పోషించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల స్థాయిలో శాంతి కమిటీ సమావేశాలపై వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-రాజాం : రాజాం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా శాంతి కమిటీ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, తహశీల్దార్ రాజశేఖర్ పాల్గొన్నారు. జిల్లాలో శాంతి నెలకొల్పే ఉద్దేశంతో మండల స్థాయిలో క్రిస్టియన్, ముస్లిం, హిందూ, ఇతర మతాలకు చెందిన పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశాల ద్వారా మత సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. తహసిల్దార్ రాజశేఖర్ తెలిపారు.

సీతం కళాశాలలో ఇన్నోవేషన్ ప్రోటోటైప్- స్టార్ట్ అప్ సెషన్

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ (కంప్యూటర్ సైన్స్) ఆధ్వర్యంలో"ఇన్నోవేషన్ ప్రోటోటైప్ ధ్రువీకరణపై సెషన్ను " ప్రొఫెసర్,రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ వి.జి ప్రసునా ప్రారంభించారు. ఈ సెషన్ లో అనేకవిషయాలను వివరించారు. ఒక ఆలోచనను స్టార్ట్-అప్గా ఎలా మార్చాలి, విలువ ప్రతిపాదన ఫిట్ , వ్యాపార ఫిట్ సాధించడం. ఈ సెషన్లో, విద్యార్థులు వారి ఆవిష్కరణలను వాస్తవ ఉత్పత్తులుగా మార్చడానికి అవసరమైన ప్రక్రియల వివరాలను తెలిపారు.ప్రధాన అంశాలు వినూత్న ఆలోచనలను వాణిజ్యపరంగా లాభదాయకమైన స్టార్టప్ ఎంటర్ప్రైజెస్గా మార్చే విధానాలను యొక్క ప్రయోజనాలు కస్టమర్ అవసరాలను ఎంతవరకు తీరుస్తాయో నిర్ధారించుకోవడం,ఉత్పత్తి మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా, లాభదాప్రస్తుత వ్యాపార ప్రపంచంలో వినూత్న ఆలోచనల ఆలోచనలకుతెలిపారు. ఒక అద్భుతమైన ఆలోచనను స్పష్టమైన, మార్కెట్-సిద్ధంగా ఉన్న ఉత్పత్తిగా మార్చడంలో ప్రోటోటైప్ ధ్రువీకరణ యొక్క క్లిష్టమైన ప్రక్రియను వివరించారు.విద్యార్థులను చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు, వారి ఆలోచనలు, ప్రశ్నలను పంచుకోవడానికి వారిని ప్రోత్సహించారు,స్టార్టప్ ఇండియా వంటి సంస్థలు అందించే అవకాశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. రాధ ,రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇతర అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీ దారులకు న్యాయం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రతీ వారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చే వినతులకు సంపూర్ణ న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదేశించారు. అర్జీదార్లు సంతృప్తి చెందే విధంగా వాటికి పరిష్కారం చూపించాలని సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 188 వినతులు వచ్చాయి. ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 64 వినతులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు త్వరలో పిజే ఆర్ఎస్ కు సంబంధించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అసలైన ఫిర్యాదుదారులకు న్యాయం చేకూర్చే విధంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. పరిష్కరించలేని పక్షంలో దానికి కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. పి జి ఆర్ ఎస్ పై ముఖ్యమంత్రి కార్యాల యం నుంచి ప్రతినెలా విశ్లేషణ నిర్వహిస్తారని, అందువల్ల అధికారులంతా వచ్చిన వినతల పరిష్కారం పట్ల చిత్త శుద్ధి చూపించాలని ఆదేశించారు.

గురువారం లోగా డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాలి:

జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఐ టి శాఖ వెబ్సైట్ లో అన్ని శాఖలు వారి వారి ముఖ్యమైన శాఖా మెమోలు , ప్రభుత్వ ఉత్తర్వులు కాపీలు వచ్చే గురువారం లోగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.